


బిజెపిని నిలువరించేందుకే కాంగ్రెస్‌కు మద్దతు

మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 13 జులై, 2024 | పేజీలు : 6

# కెపిఆర్ ఫంక్షన్ హాల్‌కు అనుమతులు ఏవి..?

## ఇదేమిటని ప్రశ్నిస్తే టాస్క్ ఫోర్స్ టీంకు సిఫార్స్ చేశామంటూ దాటవేత

### చేతులు మారిన లక్షల రూపాయలు

### నోటీసులతో సరి పెట్టిన మున్సిపల్ అధికారులు




ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి
సామాన్యుడు తాను నివాసం ఉంటేందుకు చిన్నపాటి ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే వివిధ రకాల అనుమతుల పేరుతో అడ్డుకునే మున్సిపల్ అధికారులు బడాబాబులవైపు మాత్రం కన్నెత్తి చూడని పరిస్థితి. సూర్యాపేట మున్సిపాలిటిలోని 13వ వార్డు గాంధీ నగర్ లోని కెపిఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహకులు ఏలాంటి అనుమతులు తీసుకోకుండానే నిర్మాణం చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తుంది. రెండేళ్ళ క్రితమే నిర్మాణం పూర్తి అయ్యి ప్రారంభమైన ఫంక్షన్ హాల్‌పై మున్సిపల్ అధికారులకు అనేక ఫిర్యాదులు అందిన ఏ మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవు. కేవలం నోటీసులతో సరిపెట్టారు. ఇదేమిటని ప్రశ్నిస్తే టాస్క్ ఫోర్స్ టీంకు సిఫారస్సు చేశామని దాట వేస్తున్నారు. జాజిరెడ్డిగూడెం మండలానికి ఓ వ్యక్తి మున్సిపాలిటిలోని 13వ వార్డు గాంధీనగర్ ఓ పాత రైస్ మిల్లును కొనుగోలు చేసి దానిని రెండేళ్ళ క్రితం ఫంక్షన్ హాల్‌గా నిర్మాణం చేశారు. ఎకరం విస్తరణలో నిర్మించిన కెపిఆర్ ఫంక్షన్ హాల్‌కు ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు లేకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. సామాన్యుడు చిన్నపాటి ఇల్లు నిర్మించుకుంటేనే నిబంధనల పేరుతో అడ్డంకులు చెప్పే మున్సిపల్ అధికారులు దీనిని ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోట్లాది రూపాయ లతో ఫంక్షన్ హాల్ నిర్మించిన యజమాని ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకునేందుకు రూ. 15 నుండి 20 లక్షల వరకు చెల్లించేందుకు వెనకడుగు వేయడం ఏమిటన్నది అంతు చిక్కడం లేదు. ఆ నాటి అధికారులే కావాలని ఫంక్షన్ హాల్ యజమానిని తప్పుతోవ

తరువాయి 5లో

# ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి



నల్లగొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వివరాలు మెయిన్‌లో

# యాదాద్రిలో వైద్యకళాశాల లేనట్టే!

మెయిన్‌లో...




అనుమతి నిరాకరించిన జాతీయ వైద్య మండలి
మౌలిక వసతులు లేకపోవడమే కారణం

# శ్రీ జయ కెమికల్ ఫ్యాక్టరీలో విషవాయువు లీక్

వివరాలు మెయిన్‌లో...



11 మంది కార్మికులకు అస్వస్థత : ఆరుగురి పరిస్థితి విషమం
నాలుగు నెలల్లో రెండుసార్లు ప్రమాదం-పట్టించుకోని పిసిబి అధికారులు

# విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్/గరిడేపల్లి:** ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణాత్మమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఆయన పెన్‌పహాడ్, గరిడేపల్లి మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపిహెచ్‌ఎస్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దానికి అనుగుణంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేయాలన్నారు. తరగతి గదులు, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ రికార్డులను పరిశీలించారు. కుల,ఆదాయ పత్రాల కోసం వచ్చే విద్యార్థులకు తక్షణమే అందించాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పెన్‌పహాడ్ మండల పరిధిలో సింగరెడ్డిపాలెం పాఠశాలను తనిఖీ చేశారు. ఏలాంటి అనుతులు లేకుండా సెలవులో ఉన్న ప్రధానోపాధ్యాయులు జి నరేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులకు సోకాజు నోటీసులు జారీ చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గరిడేపల్లిః మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. విద్యార్థుకు పాఠ్యాంశాలు బోధించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టడి అవర్ తప్పక నిర్వహించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులు, అధ్యాపకులకు సూచించారు. అమ్మఆదర్శ పాఠశాలల్లో పనులు పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేసి కలెక్టర్ హెల్ప్ డెస్క్‌ను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అంటువ్యాధులు ప్రభలకుండా చూడాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్‌పహాడ్, గరిడేపల్లి తహసీల్దార్లు మహేందర్ రెడ్డి, బి కవిత, ఎంపిఓలు శ్యాంసుందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు

## ఆర్‌డిఒ శ్రీనివాసులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** రేషన్ డీలర్లు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే 6ఏ కింద కేసు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హుజూర్‌నగర్ ఆర్‌డిఒ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలపురంతో పాటు గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెంలో రేషన్ దుకాణాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేసి రేషన్ డీలర్లకు క్రమశిక్షణ చర్యలకై నోటీసులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రభుత్వ అదేశాలకు అనుగుణంగా సమయపాలన పాటించాలని అన్నారు. ఇకపై రేషన్ దుకాణాలను మండల తహసిల్దార్లు, ఆర్ఐ లు, ఇతర అధికారులు అకస్మికంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. తనిఖీల కార్యక్రమంలో డిటిసిఎస్ రాజశేఖర్, ఆర్ఐ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పిల్లల కదలికలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు మారం శ్రీనివాస్ అన్నా రు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కొంత మంది పిల్లలు పాఠశాల, కళాశాలలకు, స్నేహితుల వద్దకు వెళ్తున్నామని చెప్పి చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారిన అన్నారు. గం జాయి, మద్యపానం, ధూమపానంకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలు వాడడం వల్ల వచ్చే అనార్థాలను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వివరించాలన్నారు. మత్తుకు బానిసలైన పిల్లల తల్లిదండ్రుల బాధలు వర్ణణాతీతమన్నారు. గంజాయి సేవించే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా సహా కార్యదర్శి బోడ భాగ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై తుర్కపల్లి మండల కేంద్రంలోని హై స్కూల్ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరకాలంగా కోడిగుడ్ల బిల్లులు చెల్లించడంలేదని, నెలల తరబడి ఇతర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫేస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, తక్షణమే ఇచ్చిన హామీనీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న బోజన కార్మికులకు గుర్తింపు కార్డులు, యూనిఫామ్స్ ఇవ్వాలని, సబ్సిడీతో బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మధ్యాహ్న భోజన కార్మికులు బిపాషా తస్లీమా, రాములమ్మ, పాల్గొన్నారు.



# కోర్టు భవనం రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవాలి



**ప్రజాపక్షం/కోదాడ:**కోదాడలో నూతనంగా నిర్మించే కోర్టు భవనం రాష్ట్రంలోనే మోడల్‌గా నిలవాలని కోదాడ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని 25 కోట్ల వ్యయంతో 4 అంత స్తుల్లో నిర్మిస్తున్న 4 కోర్టు భవన సముదాయాల నిర్మాణ పనులకు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ జడ్జి సత్యనారాయణలతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. కోర్టు నిర్మాణంతో కక్షిదారులు, న్యాయవాదులకు మెరుగైన సౌకర్యాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ నాయకులు గట్ల నర్సింహారావు, చింతకుంట్ల రామిరెడ్డి, చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, ఎలకా సుధాకర్‌రెడ్డి, దేవబత్తిని నాగార్జున, కెఎల్ఎన్ ప్రసాద్, తమ్మినేని హనుమంతరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గ ఫాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షుడిగా బిషప్ సుదర్శనం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ నియోజకవర్గ ఫాస్టర్స్ ఫెలోషిఫ్ నూతన కమిటి అధ్యక్షులుగా బిషప్ సుదర్శనం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట జిల్లా ఫాస్టర్స్ ఫెలోషిఫ్ ఎలక్షన్ బోర్డు చైర్మన్ సాయిని జాకబ్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బేతేలు గాస్పెల్ చర్చిలో ఏర్పాటు జిల్లా కమిటీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కోదాడ నియోజవకర్గ ఫాస్టర్స్ ఫెలోషెఫ్ గత కమిటీ కాల పరిమితి ముగియడంతో నూతన కమిటిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఫెలోషెఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.జోసెఫ్, ప్రధాన కార్యదర్శిగా రూఫస్ నాయక్, ఉపాధ్యక్షులుగా రామారావు, షేక్ కోర్నెలి, జాయింట్ సెక్రటరీగా గాబ్రియేలు, ట్రెజరర్‌గా పరంజ్యోతి, చీఫ్ కోఆర్డినేటర్‌గా జోసెఫ్‌రాజు, ఆర్గనైజర్‌గా యేసుపాదం, గౌరవ సలహదారును ఎన్నుకున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** గురుకుల పాఠశాల, కళాశాలల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎఓకు వినతి పత్రం అందజేశారు. సంఘం జిల్లా కార్యదర్శి తమ్మనబోయిన నరేష్ మాట్లాడుతూ జిల్లాలో గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అరకొర వసతులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మరింత సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. బాలెంలఎస్‌సి గురుకుల పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల డిమాం డ్‌ను పరిగణలో తీసుకోని వారిని వేదింపులకు గురిచేసిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగుల గణేష్, భూక్యా సిద్దార్థ, ధనుంజయ పాల్గొన్నారు.

# పూర్తయిన మరమ్మతు పనులు..కాలనీకి నీటిసరఫరా..



ప్రజాపక్షం ఎఫెక్ట్

**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీ లో గృహాలకు సరఫరా చేసే మెయిన్ పైప్ లైన్ చెడిపోయి ఐదు రోజులుగా కాలనిలో నీటి సరఫరా లేక కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడ్డారు. స్థానిక కాలనీ వాసులు పడిన ఇబ్బంది పడిన తీరు వర్ణనాతీతం అని గురువారం ప్రజాపక్షం దిన పత్రికలో ప్రచురితమైంది. ఈ వార్తకు అధికారులు స్పందిస్తూ మరమ్మతు పనులు ప్రారంభించారు. అయితే ఆ పనులు ఎప్పుడో పూర్తి కావలసి ఉం డగా నీటిపారుదల శాఖ అధికారులు వారి సిబ్బంది అనుభవారాహిత్యం కారణంగా ప నులు అనేకసార్లు వాయిదాలు వేస్తూ తీవ్ర అంతరా యం ఏర్పడింది. ఈ ప్రచురణతో స్పందించిన అధికారులు మరమ్మతు పనులు విజయంతంగా పూర్తి చేయించి, వెంటనే నీటిని పంపింగ్ చేసి ట్యాం కు లకు ఎక్కించారు. ఆ తరువాత విడతల వారీగా కాలనీలోకి నీటి సరఫరా జరుగుతుందని తెలియడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్నఈ సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఇలాంటి ముఖ్యమైన శాఖలలో అనుభవజ్ఞులైన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన శాశ్వత సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈ బిక్షమయ్య, వెంకటేష్ , వెంకటేశ్వర్లు, మల్లేష్, నర్సింహా,అక్తర్, పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు

## ఆర్డీవో సూర్యనారాయణ



**ప్రజాపక్షం/కోదాడ:** రేషన్ డీలర్లు ఏమైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను ఆయన అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల వద్ద నిల్వ ఉన్న బియ్యం, రికార్డులో నమోదై పూర్తి వివరాలు ఉండాలని, రేషన్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వెంటనే డీలర్‌షిప్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో అక్రమంగా బియ్యం కొనేవారిపై నిఘా పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి అనిల్ తదితరులు ఉన్నారు.

# మొక్కలను సంరక్షణ మన బాధ్యత



**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి గ్రీవెన్స్‌డేలో మొక్కలకు నీళ్లుపోసి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని మునగాల ఎంపిడివో రమే ష్ దీన్‌దయాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, ఎంపిడివో కార్యాలయ ఆవరణతో పాటు పలు వీధుల్లో మొక్కలకు నీళ్లుపోశారు. ఈ కార్యక్రమంలో ఎపీవో శైలజ, ఇసి కళ్యాణ్, టెక్నికల్ అసిస్టెంట్లు నూకల శ్రీధర్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన



**ప్రజాపక్షం/మునగాల:**ప్రస్తుత వర్షకాలంలో పారిశుద్యం లోపించి ప్రజలకు అనేక రోగాల బారిన పడుతున్నారని, అధికారులు స్పందించి గ్రామా ల్లో పారిశుద్ధ్యం పరిశుభ్రతగా ఉండే విధంగా చూడాలని మండల ప్రత్యేక అధికారిణి, డిప్యూటి సిఇవో శీరిష అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం, కృష్ణానగర్ గ్రామాలను ఆమె సందర్శించారు. సంపద వనాలను, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/చండూరు :** సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాకారంతో చండూరు మండలంలోని 11 గ్రామ పంచాయితీలలో 20 మందికి మంజూరైన 5లక్షల 4వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, సుజావుద్దీన్, పల్లె వెంకన్న, పోలు వెంకట్‌రెడ్డి, గంట సత్తయ్య, భూతరాజు ఆంజనేయులు, అబ్బనబోయిన లింగయ్య, సాపిడి రాములు,ఇరిగి రాజు,నాతాల విష్ణు వర్ధన్‌రెడ్డి, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిదని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నేను నా మిర్యాలగూడ స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండవ రోజు వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి మాట్లాడారు. ప్రజలు తమ ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటారో వీదులను కూడా అదేవిధంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో వ్యాదులు ప్రబలే అవకాశం ఉన్నందున వ్యర్థాలను ఆరుబయట పడవేయకుండా మున్సిపల్ పారిశుద్ధ్య వాహనాలకు అప్పగించాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్‌ను అధికంగా వినియోగించడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందన్నారు. వాడిన కవర్లను కాల్వలో పడవేయడం వల్ల కాల్వలు పూడిపోయి మురుగునీరు నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారుతాయన్నారు. మురుగు కాల్వలలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాల్సిన బాధ్యత పారిశుద్ధ్య కార్మికులు ఒక యజ్ఞంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### ఈదులగూడలో స్వచ్ఛ మిర్యాలగూడ

శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపుమేరకు స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఈదులగూడ 5వ వార్డులో మున్సిపల్ సిబ్బందితో కలిసి కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బండి యాదగిరిరెడ్డి, మంత్రాల రుణాల్‌రెడ్డి, రవి నాయక్‌లు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మురుగు కాల్వల్లో చెత్తను తొలగించడం, పిచ్చిమొక్కలను తొలగించడం వంటి పనులను చేపట్టారు. కార్యక్రమంలో పావని, జవాన్, సైదులు, భిక్షం, రవి పాల్గొన్నారు.

### జీవకోటి మనుగడకు మొక్కలే జీవనాధారం



జీవకోటి మనుగడకు జీవనాధారం మొక్కలేనని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ఆయన మొక్కలను నాటి మాట్లాడారు. కాలుష్యం పెరిగి మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా రెండు మొక్కలను నాటి అవి జీవం పోసుకునేలా బాధ్యత తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందజేత



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు హెటిరో పరిశ్రమ యాజమాన్యం నోట్ పుస్తకాలు, బ్యాగులు, పెన్సిల్స్ తదితర వస్తువులను అందజేసింది. శుక్రవారం రోజున మండలంలోని పిట్టంపల్లి, పేరెపల్లి, బొంగోని చెర్వు తదితర పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో పరిశ్రమ హెచ్ఆర్‌లు సురేష్, కరుణాకర్‌లు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్‌గౌడ్, సులోచన, జయంతిమాల తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో పాఠశాలలో వన మహోత్సవం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** కొండమల్లేపల్లి పట్టణంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంను పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు. మొక్కలు పెంచడం ద్వారా అవి చెట్లుగా మారి పర్యవరణానికి చేకూర్చే ప్రయోజనాలను, చెట్లను నరకడం వలన కలిగే నష్టాలను విద్యార్థులు నాటిక, నృత్య రూపంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెట్ ఎం. ఆనంద్‌రెడ్డి, ప్రిన్సిపల్ పర్వీన్‌సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, నాగమణి, మాధవి, శోభారాణి, సరస్వతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలోని వాయిల సింగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేసి ఇటీవల బదిలిపై వెళ్లిన ఐదుగురు ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భావ్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపిపి చూడూరు వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం అన్నారు. బదిలి అయిన ఉపాధ్యాయులు ప్రమోషన్లతో వెళ్లడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వర్ రావు, కవిత కళాశాల ప్రిన్సిపల్ గద్దె రఘు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు చలసాని శేఖర్, యూటిఎఫ్ బాధ్యులు చూడూరు ప్రసాద్ రావు, మాజీ ఎస్ఎంసి ఛైర్మన్ కొల్లు సుబ్బారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బుర్ర కళ్యాణి, ఉపాధ్యాయులు దాములూరి సుబ్బారావు, పోతు శేఖర్, కె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మనిషి భవిష్యత్తును నిర్ధేశించేది విద్య



## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/నకిరేకల్(చిట్యాల) :** మనిషికి ఉజ్వలమైన భవిష్యత్తును నిర్ధేశించేది కేవలం విద్య మాత్రమేనని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులు వేముల వీరేశం స్థాపించిన ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం కోసం ఏర్పాటు చేసిన వివిఎం స్కూల్‌ను శుక్రవారం రోజున ప్రెస్ అకాడమి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎంఎల్ఏలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత విద్యావంతుడైతే అతని గ్రామంతో పాటు దేశం ఉన్నతంగా తయారౌతుందన్నారు. ఉన్నతమైన మనసుతో ఎంఎల్ఏ వేముల వీరేశం ఈ పాఠశాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. పభుత్వ విప్‌బీర్ల ఐలయ్య, మిర్యాలగూడెం ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి, నాయకులు నేతి విద్యాసాగర్, పూల రవిందర్, పూజర్ల శంభయ్య, జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి, ఉద్దీపన ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ కె ఆనంద్, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ టి పూర్ణచంద్ర శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని హాజరు పుస్తకాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కుక్క కాటుకు ఇచ్చే రాబిస్, చిన్నపిల్లలకు ఇచ్చే వాక్సిన్‌లను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న పేషెంట్స్‌ను వైద్య సేవలు అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న సీజనల్ వ్యాదుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలను అందించాలను పూర్ణచంద్ర సూచించారు. ఆయన వెంట వైద్యాధికారులు సయ్యద్ అజార్ అహ్మద్, సత్యా నరేష్ తదితరులున్నారు.

## సీనియర్ సివిల్ జడ్జికి సన్మానం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మండలంలోని పెంచికల్ దిన్నె గ్రామంలో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు హాజరైన సీనియర్ సివిల్ జడ్జి జిట్ట శ్యాంకుమార్, జూనియల్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లను మహాతరం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యూత్ అధ్యక్షులు జింకల భాస్కర్ మాట్లాడుతూ న్యాయపరమైన సలహాలు, సూచనలు అందించడం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కొప్పుల రామకృష్ణ, సతీష్, క్రాంతి నికేతన్, సుంకర క్రాంతి కుమార్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరి సుంకర దిప్తి, జక్కుల వీరయ్య, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఫ్రై డేడ్రై డే కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని 8వ వార్డులో మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీ పూడికతీత, పరిసరాలు దుర్గందం వెదజల్లకుండా బ్లీచింగ్ చల్లించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముగురు కాల్వల్లో చెత్త చెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా చూడాలన్నారు. ప్రతి వార్డుల్లో రాత్రి వేళల్లో ఫాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పనితీరుపై సమీక్ష



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం అధికారుల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఎంపీడీవో ఆఫీస్ సమావేశం మందిరంలో మండల ప్రత్యేక అధికారి టీ.నాగిరెడ్డి, అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను యగు ప్రజావాణి, ప్రజా పాలన, వనమహోత్వములతో పాటు ఇతర పనుల ప్రగతి పై మండల అధికారులకు , పంచాయతీ కార్యదర్శులకు , ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. ఎంపీడీఓ కె ఉమేష్ కుమార్, ఎంపీవో సుధాకర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ అరుణ్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## డిండిలో ఆపరేషన్ ముస్కాన్

**ప్రజాపక్షం/డిండి :** శుక్రవారం డిండి పట్టణంలో ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్ టీం వారు ఆకస్మికంగా తనిఖీ చేసి పనిలో నిమగ్నమైన మైనర్ బాలునికి విముక్తి కల్పించారు. మెకానిక్ షాపులో 17 సంవత్సరాల బాలుడిని పనిలో చేర్చుకున్న డిండి పట్టణానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి బాలున్ని తల్లితండ్రులకు అప్పగించినట్లు డిండి ఎస్ఐ బి. రాజు తెలిపారు.

# జింకల బెడద నుండి పంటలను కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి యువ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు వినతి పత్రం అందజేశారు.బంజారాహిల్స్ లోని శుక్రవారం ఆయన నివాసంలో మాజీ నల్లగొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిలివేరు విష్ణు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దామెర భీమనపల్లి గ్రామంలో రోడ్లు చెడిపోవడం వలన వర్షం పడితే నీరు నిల్వ ఉండి ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని అదేవిధంగా



దోమలు ,ఈగలు వాలి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉన్నదని ఉన్నారు అందుకని అంతర్గత సి.సి రోడ్లను మంజూరు చేయాలని అన్నారు. అదేవిధంగా డ్రైనేజ్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి నిధులు మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా దామెర భీమనపల్లి , కమ్మగుడ, లేం కలపల్లి, సరంపేట, రాంరెడ్డిపల్లి, తనేదార్ పల్లి, గ్రామాల రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న జింకల ను అటవి ప్రాంతాలకు తరలించాలని వాటి బెడద నుండి పంటలను కాపాడాలని ఎంఎల్ఏను కోరారు. ఇందుకు ఎంఎల్ఏ స్పందించి కచ్చితంగా గ్రామ అభివృద్ధి కి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు,మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజీ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణ, పాక నగేష్, యాదయ్య, బంతిలల్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు ఘనం వీడ్కోలు



**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు ఇటీవల బదిలీలు కావడంతో సంవత్సరాల తరబడి ఆయా పాఠశాలలో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు పలు పాఠశాలల విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. మండల పరిధిలోని ఎం మల్లేపల్లి, వింజమూరు, తీదేడు ప్రభుత్వ పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు శుక్రవారం వీడ్కోలు పొందారు. ఎం మల్లేపల్లిలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు కోట్ల యాదగిరి, పద్మమ్మ, రేణుక, కవిత వీడ్కోలు సందర్భంగా విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లను, నోట్‌బుక్‌లను అందజేశారు. వారిని విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. వింజమూరు, తీదేడు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీదేడు గ్రామ మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, మర్రి పాండురంగా రావు, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** కళ్యాణి ఆత్మహత్యకు కారకులైన కొమ్మనబోయిన మధు, ఆరూరి శివలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి డిమాండ్ చేశారు. మాడుగుల పల్లి మండలం చింతలగూడెం గ్రామం కొత్త రామలింగం రజిత కూతురు కొత్త కళ్యాణి 18 సంవత్సరాలు ఇద్దరు పోకిరిల వేధింపుల కారణంగా గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాన్ని ఐద్వా, సిపిఎం నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు చేసినా కానీ వాటిని అమలుపరచడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, తుమ్మల పద్మ, తంగేళ్ల నాగమణి, గారె పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు రుణ గుర్తింపు కార్డుల ఇవ్వాలి : సిపిఎం



**ప్రజాపక్షం/నాంపల్లి :** కౌలు రైతులకు రుణ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మం డల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధి లోని అన్ని గ్రామాలలోకౌలు రైతుల సమస్యలు ఉన్నాయని కౌలు రై తులకు పంట రుణాలు, రైతు బంధు, రుణమాఫీ ప్రభుత్వం అందజేయాలని ఆ యన కోరారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా పంట రుణా లు ఇవ్వాలని చెబుతున్నా బ్యాంకర్లు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. సాగు చేసే రైతులందరికి వయస్సుతో నిమిత్తం లేకుండా రైతు బీమా ఇన్సూరెన్సును రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వర్తింపజేయాలని అన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, దుర్గయ్య, రవి, సైదులు, వెంకటయ్య పాల్గొన్నారు.

# 24గంటల వైద్య సేవలు అందించాలి

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సౌకర్యం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోరుబాటలో కార్యక్ర మంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి ఆరోగ్య సిబ్బంది, ఎంపిహెచ్‌డబ్ల్యూ, రవి, ల్యాబ్ టెక్నీషియన్ వల్లపు కొమురయ్య, యునాని ఫార్మాసిస్టు స్వరూపలను ఆసుపత్రిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఆసుపత్రికి వంద మంది దాకా ఔట్ పేషెంట్స్ ఆసుపత్రిలో 2004వ సంవత్సరం వరకు 24 గంటల వైద్య సేవలను అందించారని ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్ట్, క



మ్యూనిటి హెల్త్ ఆఫీసర్, అటెండర్, స్వీపర్ 18 రకాల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు, అదనపు సిబ్బంది మొదలైన సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని విమర్శించారు. తక్షణమే ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సిపిఎం మండల కమిటి సభ్యుల పోతరబోయిన సత్యనారాయణ, ఖలీల్‌లు పాల్గొన్నారు.

# నల్లగొండ రీజియన్‌కు త్వరలోఎలక్ట్రిక్ బస్సులు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఆర్టీసీ నల్లగొండ రీజియన్‌కు త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని నల్లగొండ ఆర్ఎం ఎం.రాజశేకర్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన శుక్రవారం మిర్యాలగూడ బస్ డిపోను సందర్శించి మాట్లాడారు. 2,3 నెలల్లో రీజియన్‌కు 50 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయని, నల్లగొండ, సూర్యాపేట డిపోలకు ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లు అందుబాటులో ఉన్నందున ఆయా డిపోలకు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. తరువాత మిర్యాలగూడ డిపోకు ఇవ్వనున్నట్లు తెలిపారు. రీజనయ్‌కు కొత్తగా రూట్లలో 30,ఇదివరకు 65 డ్రైవర్ల, 20 కండక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు నివేదించానని, రాష్ట్ర స్థాయిలో భర్తీ జరిగే సమయంలో నల్లగొండ రీజియన్‌కు భర్తీ జరిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మిర్యాలగూడ బస్‌డిపోలో ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లు, కండక్టర్లను, గ్యారేజీ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందచేశారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎం పాల్, సీఐ భారతిబాయి ఉన్నారు.

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కోసం కృషి చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ ఎన్నికల అధికారి కపిల్ దామోదర్ అన్నారు. శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఇప్పటివరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు.యూత్ కాంగ్రెస్ కమిటీలో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారు విత్ ఐవైసీ యాప్ ద్వారా ఎన్నికలలో పోటీ చేయవచ్చని వివరించారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్నవారు పోటీ చేయడానికిఅర్హులని వెల్లడించారు. ఓపెన్‌సిస్టం ద్వారా ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నాయకునిగా ఎదగడానికి యూత్ కాంగ్రెస్ మొదటి మెట్టన్నారు. ఎన్నికలలో పోటీ తత్వం పెరగాలని పేర్కొన్నారు. సమావేశంలో యూ త్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జి కోర్ర రాంసింగ్,షేక్ జహంగీర్ బాబా, పుట్ట రాకేష్, మంచికంత సిద్ధార్థ, గాలి నాగరాజు, నందిని, కొప్పు నవీన్ గౌడ్ పాల్గొన్నారు.


# ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం /భువనగిరిరూరల్:** భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామానికి చెందిన ప్రిన్స్ టైలర్ ప్రోపేటర్ రాచర్ల శంకరప్ప ఇటీవలనే అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి శివ స్వాముల బృందం తరపున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లమాసు బాలరాజు గౌడ్, భూష బోయిన నరసింహ యాదవ్, పాక జహంగీర్ యాదవ్, నల్లమసు ప్రసాద్ గౌడ్, రాగీరు పాండు గౌడ్, పాక శంకర్ యాదవ్, పాక మహేష్



యాదవ్, రాగిరి బాలరాజు గౌడ్, బోడపట్ల మోహన్ రెడ్డి, భూష బోయిన సాయి, ఈర్ల భాస్కర్, కుటుంబ సభ్యులు రాచర్ల కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో వెలగని వీధి దీపాలు



**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెల అభివృద్ధి మసకబారుతుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల పరిధిలోని గొడకొండ్ల విటినగర్‌లో వీధి దీపాలు వెలగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని వాపోయారు. వర్షాలకు గ్రామాలలో గడ్డి ఏపుగా పెరిగి విషసర్పాలు తిరుగున్నాయని, వీధి దీపాలు లేక పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు గ్రామాలను పట్టించుకొని, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, మంచినీటిసౌకర్యంపై దృష్టిసారించి ప్రజాసమస్యలు పరిష్కరించాలని మండలవాసులు కోరుతున్నారు.

# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

## రేవంత్‌రెడ్డికి జూలకంటి వినతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కలిసి వినతిపత్రం అందచేశారు. ఆయన మాట్లాడుతూ భూమాత పథకంలో భాగంగా లోపాలను సరిచేసి రైతులకు పాస్ పుస్తకాలను అందించాలన్నారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి గ్రామసభల ద్వారా పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన పంటలకు ప్రభు త్వం పంట బీమా పథకాన్ని అమలు చేసి నష్ట పరిహారం అందించాలన్నారు.సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో కల్తీ విత్తనాలు, ఎరువులను అరికట్టి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు రుణమాఫీ అమలు చేయాలని, రైతులందరికి రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలన్నారు. అటవీ హక్కు చట్టం ప్రకారం అర్హులకు హక్కు పత్రాలు అందించి ఫారెస్ట్ అధికారుల వేధింపులను ఆపాలన్నారు. కార్యక్రమంలో శోబన్, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు వద్ది శంకరయ్య కుటుంబానికి కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 50 కిలోల బియ్యం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం కల్లుగీత కార్మిక సంఘం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కుగురైన గీత కార్మికుడు శంకరయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పాండాల మైసయ్య, నాయకులు కొండ మల్లేష్, రాంపల్లి సత్యనారాయణ, రాంపల్లి సోములు, కొండ అశోక్, కొండ నందు, వద్ది లింగమయ్య, ఎడ్ల కృష్ణ, అంతరి మల్లేష్, ఆకుల స్వామి, మల్లేష్, నర్సింగ్ రావు బాలు నరసింహ, పాండు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి పరామర్శ



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ఇటీవల తాడిచెట్టు పై నుండి పడడంతో తీవ్ర గాయాలు అయ్యి ఇంట్లో కోలుకుంటున్న సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, టిఆర్ఎస్ మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్, పట్టణ అధ్యక్షుడు మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ కిష్టయ్య, మాజీ సర్పంచ్ పండరి, నాయకులు అశోక్, మధు, శంకరయ్య, ఉప్పలయ్య, సంపత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా హరిబాబు

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన భీమగాని హరిబాబుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. వారికి కలెక్టర్ హనుమంతు జండగే ఆదేశం పత్రం ఇచ్చి సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో విధులు నిర్వహించాలని చెప్పారు.



## ఉపాధ్యాయులు గ్రామాలకు వెళ్లి విద్యనందించాలి



**ప్రజాపక్షం/(నల్లగొండ)నకిరేకల్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నకిరేకల్ మండల కేంద్రంలో ఎంఎల్ఏ వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఉద్దీపన కార్యక్రమాలను తన పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి విద్యనందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం వివిఎం పేరుతో ఇంగ్లీష్ మీ డియం పాఠశాలను స్థాపించి పేద విద్యార్థులకు సేవలందించడం అభినందనీయమని అన్నారు.ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఒక మంచి లక్ష్యంతో పనిచేస్తున్న ఎంఎల్ఏ వీరేశంకు తన పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద పిల్లల కోసం ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్థాపించడం పట్ల వీరేశంను అభినందించారు. విద్యతో పాటు, ఇతర రంగాలలో సైతం సేవలు అందించాలని ఆయన కోరారు. వివియం పాఠశాలలో చదివిన విద్యార్థులు గొప్ప స్థానాలలో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో విద్య ముఖ్యమని అన్నారు. జీవితంలో పైకి రావాలంటే విద్యనే ఆధారం అని అన్నారు. మంచి దృక్పథంతో స్థాపించిన పాఠశాల వ్యక్తి జీవితంలో మంచి మార్పు తీసుకొస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో విద్య బాగుంటుందని అనుకోవడం అపోహ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎంఎల్సి నర్సిరెడ్డి, మాజీ ఎంఎల్సి పూల రవీందర్, డిఈఓ బిక్షపతి, టిఆర్టియు జిల్లా అధ్యక్షులు హరికుమార్, టిఎస్ యుటిఎఫ్ ఆధ్యక్షులు ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భద్రాచలం గౌరెల్లి నాలుగు లైన్ల ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.80 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డిని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న భూ నిర్వాసితుల అభిప్రాయ సేకరణలో రెండవ రోజు శుక్రవారం దంతూరు కనుముకుల గ్రామ రైతులతో ఆర్డిఓ, రెవెన్యూ అధికారులు సమావేశమయ్యారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం దంతూరు గ్రామంలో 25.05 ఎకరాలు కనుముకుల గ్రామంలో 26 ఎకరాల గుంటన్నర భూమిని సేకరించిన వివరాలను ఆర్డీవో వెల్లడించి సంబంధిత భూ నిర్వాసితులు తమ తమ అభిప్రాయాలు సూచనలు చెప్పాలని కోరగా రైతులు తమ ఆవేదనను నష్టపోతున్న తీరును వ్యక్తం చేశారు. మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించి తమకు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా వ్యవసాయం చేసుకునే రైతులు చాలావరకు మూసి పరివాహక ప్రాంతంలో ఉన్నందున పెద్ద మోటర్స్ తో పైప్ లైన్లతో లక్షల రూపాయలు వెచ్చించి నీరందిస్తున్నారు. తాజా రోడ్డు నిర్మాణంతో రోడ్డుకు ఇరు ప్రక్కల భూములు విభజన జరగడంతో పంటలకు నీరందించలేని పరిస్థితి ఎదురయ్యి వ్యవసాయం చేసుకో లేకుండా ఆగమై పోతున్నామని, మరికొంతమంది తాము పూర్తిగా భూమి కోల్పోయి జీవనాధారాన్ని కోల్పోతున్నామని తీవ్ర ఆవేదనను ఆందోళన వ్యక్తం చేశారు. నష్టపోతున్న ప్రతిదానికి ప్రత్యామ్నాయం చూపించి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని ఆయనతో విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూనిర్వాసితులకు ప్రభుత్వం తగినంత పరిహారం చెల్లిస్తుందని రైతులు ఆందోళన చెందవలసిన పనిలేదని తమ అభిప్రాయాలను సూచనలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించి తగిన న్యాయం ప్రభుత్వం తప్పకుండా చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఎకరాకు అందించే పరిహారాన్ని తప్పకుండా తీసుకోవాలని లేని ఎడల న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని రోడ్డు నిర్మాణం మాత్రం ఆగదని స్పష్టం చేశారు. భూ నిర్వాసితులు సహకరించాలని కో రారు. రైతులకు ఇంకా ఏమైనా సందేహాలు, అభిప్రాయాలుఎక్కువ నష్టపరిహారం కావాలనుకుంటే కలెక్టర్‌కు విన్నపాలు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి, డిఐ వెంకటయ్య,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ సురేందర్‌లు పాల్గొన్నారు.

## కాషవాడలో రేషన్‌షాప్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/మోత్కూర్:**మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి కాషవాడలో రేషన్ షాప్ ఏర్పాటు చెయ్యాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్య లు బొల్లు యాదగిరి, సీనియర్ నాయ కులు పైళ్ల యాదిరెడ్డి ప్రభుత్వాన్ని డి మాండ్ చేశారు. పల్లె పల్లెకు పోరు బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మోత్కూర్‌లోని కాషవాడలో పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసుకోన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాషవాడ, డాబాంగ్లా మున్సిపాలిటీలో భాగమైన పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత పది ఏళ్లుగా అనేక కుటుంబాలకు రేషన్ కార్డులు రాలేదని, ఉన్నా వారి పిల్లల పేర్లు నమోదు కాలేదని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో, ఆరోగ్య సిబ్బంది కావలసిన మందులను ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, గుండు లక్ష్మి , ఎండీ గోరిమియా, లాల్బ్, మదార్, ఇమామ్, మొలాబీ, సత్తిబీ, దానేశాయబ్, పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇటీవల నూతనంగా ఎన్నికైన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని బీబీనగర్ మండల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘానికి అధిక నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట క్రషర్ మిషన్ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, వలిగొండ బ్యాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామస్వామి, నివాస్ రెడ్డి, ఆముదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మేకల దొంగలకు జరిమానా



**ప్రజాపక్షం/ రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా మునిపట్ల గ్రామానికి చెందిన బూషపాక పురుషోత్తం, షాకాపురం నవీన్‌లు మోత్కూర్ మండలం బుజిలాపురం, పాటిమట్ల గ్రామాల్లో మేకపోతులను దొంగతనం చేసి 2022లో అరెస్ట్ అయ్యారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దొంగతనానికి సంబంధించిన సాక్ష్యాలను పోలీసులు రామన్నపేట కోర్టులో ప్రవేశపెట్టారు. రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడి ప్రదీప్ కేసు విచారణ చేసి పోలీసులు ప్రవేశపెట్టిన సాక్ష్యాధారాల ఆధారంగా గురువారం ఐపీసీ సెక్షన్ 380 ప్రకారం దోషులిద్దరికి చేరో రూ.6వేల చొప్పున రూ.12వేల జరిమానా విధించారు.

## ట్రినిటి పాఠశాలలో పసుపు రంగు దినోత్సవం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటి పాఠశాలలో పసుపు దినోత్సవాన్ని విద్యార్థులు,ఉపాధ్యాయబృందం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు పసుపు రంగు ఆవశ్యకతను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉజ్జిని మంజుల మాట్లాడుతూ మానవాళికి పసుపు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు దినోత్సవాన్ని నిర్వహించారు. గోరింటాకు శరీరంలోని వేడిని తగ్గిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు, ఉపాధ్యాయులు మాలిక్, శివరాణీ,నీరజ, స్వప్న, అనూష, లక్ష్మి ప్రియ పాల్గొన్నారు.

## అనుమతులు ఏవి..?

(మొదటిపేజీ తరువాయి)

పట్టించి ప్రభుత్వానికి రావాల్సిన సొమ్ములో కొంత తమకు ఇస్తే ఏలాంటి అనుమతులు లేకున్నా దానికి ఇంటి నెంబర్ ఇస్తామని చెప్పినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు యజమాని సైతం తన ఆర్థికభారాన్ని తగ్గించుకునేందుకు అధికారులు చెప్పిన మాటలతో ఏలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మాణం చేపట్టి కేవలం మున్సిపాలిటి నుండి ఇంటి నెంబర్ పొందినట్లు సమాచారం. ఈ ఫంక్షన్ హాల్‌కు అనుమతులు లేవన్న విషయం ఆ నోట ఈ నోట పడి బయటికి పొక్కడంతో అధికారులకు ఫిర్యాదులు అందాయి. తమ అవినీతి భాగోతం ఎక్కడ బయట పడుతుందోనని భయపడ్డ సంబంధిత అధికారులు నోటీసులు జారీచేసి చేతులు దులుపుకున్నారు. అనుమతులు లేని భవనా లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం డబుల్ టాక్స్ వేసి వసూళ్లు చేస్తున్నారు. కెపిఆర్ ఫంక్షన్ హాల్ అనుమతులు లేకపోవడంపై వస్తున్న ఆరోపణలపై మున్సిపల్ అధికారులను ఇదేమిటని ప్రశ్నిస్తే తాము 21సెప్టెంబర్ 2023న ఫంక్షన్ హాల్ యజమానికి నోటీసులు జారీ చేశామని టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతు న్నారు.7రోజుల్లో సమాధానం ఇవ్వాలని లేనిచో మున్సిపల్ యాక్టు 2019 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందులో పేర్కొన్నా యజమాని నుండి నేటికి ఏలాంటి లిఖితపూ ర్వక సమాధానం ఇవ్వలేదన్నారు. దీంతో తాము జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ఆర్డిఓ, పోలీస్ సీఐ, ఫైర్, ఇరిగేషన్ అధికారులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్‌టీంకు ఈ విషయాన్ని సిఫారస్సు చేశామని టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు. అనుమ తులు లేని భవనాలను ఉపేక్షించకుండా కూల్చివేస్తున్న టాస్క్ ఫోర్స్ టీం ప్రభుత్వ ఆదాయనికి గండిపెట్టి అక్రమంగా ఫంక్షన్ హాల్ నిర్మించి ఒక్కోక్క కార్యానికి లక్షలు దండుకుం టు న్నయజమానిపై ఏలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే



**ప్రజాపక్షం/యాదాద్రి :** వన మహోత్సవ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని, శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్య శాఖలతో మొక్కలు నాటే కార్యక్రమాలను సమీక్షించారు. జిల్లాకు నిర్దేశించిన 17 లక్షల 44 వేల మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అవెన్యూ, కమ్యూనిటీ ప్లాంటేషన్ సంబంధించి గుంతలు తీసే కార్యక్రమం వెంటనే పూర్తి చేసి మొక్కలు నాటడం ప్రారంభించాలని, నాటిన మొక్కల సంరక్షణ చాలా ముఖ్యమని, అందుకోసం గ్రామాలు, మున్సిపాలిటీల వారిగా యాక్షన్ ప్లానుతో ప్రతి మొక్క బ్రతికేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెరువులు, శిఖం భూములలో మొక్కలు నాటి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమల యజమానుల సహకారంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, పచ్చదనం పెంపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని, పది శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగించి మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని, అలాగే మున్సిపల్, గ్రామాలలోని నర్సరీలలో మొక్కల సంరక్షణ ముఖ్యమని, ప్రజాప్రతినిధులను వన మహోత్సవ కార్యక్రమాలలో భాగస్వాములను చేసి లక్ష్యాలను సాధించాలని, పచ్చదనం పెంపొందించడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఎక్సైజ్ అధికారి సైదులు, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాంజలు రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి నర్సింహ్మా, ఇఇ పంచాయితీరాజ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం అధ్యక్షులుగా యేర్రగుంట్ల వెంకటేష్



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవికి ఎన్నికలు శుక్రవారం జరిగాయి. ఉత్కంఠ జరిగిన ఈ పోరులో అధ్యక్షుడిగా యేర్రగుంట్ల వెంకటేష్ తన సమీప అభ్యర్థి మార్గం యాదగిరిపై 165 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా దీకొండ వెంకటేష్ కోశాధికారిగా మధుసూదన్ విజయం సాధించారు. వీరంతా ఒకే ప్యానెల్ లో పోటీ చేసినవారు కావడం విశేషం. విజయం సాధించిన వీరికి స్థానిక పద్మశాలీలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఓటర్లు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుతామని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని విజేతలు పేర్కొన్నారు. పలువురు వీరిని సన్మానించి అభినందనలు తెలిపారు.

# మత్స్యశాఖ సంచాలకులను కలిసిన డైరెక్టర్ ఝాన్సీ



**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మచ్చ శాఖ సంచాలకులు ప్రియాంక అలా ను యాదాద్రి భువనగిరి జిల్లా పిశారెస్ చైర్మన్ పాశం సంజయ్ బాబు, డైరెక్టర్ బోయిని ఝాన్సీ శుక్రవారం ఆఫీసులో కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రవిశంకర్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం




**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రంలోని సంఘ్య తండా గ్రామం ప్రాథమిక పాఠశాలలో గత 9 సంవత్సరాల నుంచి మూతపడ్డ పాఠశాలను తన రాకతో తెరిపించి తండాలో ఉండే పేదింటి పిల్లలందరికీ వంద శాతం నాణ్యమైన విద్యను అందించి ఈరోజు పిల్లల చేత, గ్రామ ప్రజల చేత ఘన సన్మాన కార్యక్రమాన్ని జరుపుకోవడం తమకు కూడా గర్వకారణం అని భూక్య సంతోష్ నాయక్, గ్రామస్తులు అన్నారు. అనేకమంది పిల్లలు నవోదయ, గురుకులాల్లో సీటు సంపాదించే విధంగా వారిని తీర్చిదిద్దిన ఘనత నరసయ్య సారుదని, అదేవిధంగా జేతిరామ్ తండాలో ఉపాద్యాయులు శశికాంత్ సార్ కూడా విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి, సమాజంలోని వివిధ అంశాల పట్ల క్రమశిక్షణతో కూడిన విద్యనే నేటి సమాజానికి అవసరమని భావించి తండ పిల్లలను తీర్చినటువంటి ఉపాధ్యాయులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,సంగ్య తండా ప్రధానోపాధ్యాయులు, స్థానికులు రాజేష్ నాయక్,మాజీ సర్పంచ్ లలిత దేవేందర్, స్కూల్ చైర్మన్ కవిత, గ్రామ కారోబార్ బాలాజీ నాయక్,శేఖర్,వీరు నాయక్, యువకులు పాల్గొన్నారు.

# ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను కలిసిన మాజీ ఎంపీపీ



**ప్రజాపక్షం/ఆలేరు :** ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగరిగారి ప్రీతంనీ ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి వెంబడి సారాజిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు తదితరులు ఉన్నారు.

# నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలి




**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను మంజూరు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ అన్నారు. మండ లంలోని మర్యాల గ్రామంలో శుక్రవారం సిపిఐ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేదలు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లను కట్టించాలన్నారు. రోడ్డు లేని గ్రామాలకు వెంటనే బీటీ రోడ్డులు మంజూరు చేసి రోడ్లను వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం, ఏన్నాగాల్ల రాజప్ప, వడ్లకొండ భారతమ్మ, పల్లపు మల్లేష్, ఉడతల మైసయ్య, చిప్పల జయమ్మ, బుజ్జి, కే ఆనంద్, జిన్న బాలరాజు, పుల్లూరి పద్మ, వై మౌనిక, రెడ్యా నాయక్, విట్టల్ నాయక్, సాయిలు, మినయ్య పాల్గొన్నారు.

# సిఎంని కలిసిన ఉపేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఆలేరు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి సుదీర్ఘ కాలం సేవలు అందించిన తనకు తగిన ప్రాధాన్యత కల్పించి ఏదైనా కార్పొరేషన్లు అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని పార్లమెంటు సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డిని కోరారు. సీఎం మాట్లాడుతూ పార్టీకి మీలాంటి సీనియర్ల సహకారం ఎంతో అవసరమని కొనియాడారు. తన వంతు కృషిగా తప్పక అవకాశం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# వృద్ధులకు చేతి కర్రలు ట్రైపాడ్‌లు పంపిణీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి గ్రామం మెహర్ నగర్, జలాల్ పురం గ్రామాల్లోని వృద్ధులకు స్వచ్ఛంద సేవా సంస్థ ఏటిసి, సిఎస్ఆర్ హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం చేతి కర్రలు ట్రైపాడ్, ఎల్బో కచేస్ ఐటమ్స్ పంపిణీ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ హెల్పేజ్ ఇండియా వృద్ధుల సంఘాలకు డిజేబుల్ డివైస్ డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నామని తెలిపారు.ఈ సంస్థ వృద్ధుల కోసం పని పనిచేస్తుందన్నారు. వృద్ధుల సమాఖ్య పెద్దలందరూ చంద్రమ్మ ఆనందం వాలంటీర్స్ ‌సు మలత స్వరూప కృతజ్ఞతలు తెలిపారు. హెల్పేజ్ ఇండియా హెల్పేజ్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ శారదాక్ డైరెక్టర్ యతేంద్ర మిర్నాల్ శ్రీకాంత్‌లు ఇందులో పాల్గొన్నారు.




# యువతిఆత్మహత్యకు కారకులైన నిందితుల అరెస్ట్

## డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** యువతిని వేదించి ఆమె ఆత్మ హత్యకు కారకులైన నిందితులను అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన సమాశేశంలో ఆయన మాట్లాడారు. మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీ చింతలగూడెం కాలనీకి చెందిన యువతి కొత్త కల్యాణిని గత కొన్ని రోజులుగా అరూరి శివ, కొమ్మనబోయిన మధు అనే అతను ప్రేమ పేరుతో వేదిస్తుండగా అతని వేదింపులను భరించలేక ఈనెల 6న మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగగా చుట్టుపక్కల వారు గమనించి వెంటనే మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ఆమెను నల్లగొండ జిల్లా కేంద్రం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పందుతూ ఈనెల 9న మృతిచెందిందన్నారు. మాడ్గులపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు తాను రూరల్ సీఐ వీరబాబు, ఎస్‌ఐ జి.శరత్‌బాబుబులు దర్యాప్తు చేసి శుక్రవారం నిందితులు ఆరూరి శివ, కొమ్మనబోయిన మధులను అరెస్ట్ చేసి వారి నుంచి రెండు మొబైల్స్ స్వాదీనం చేసుకున్నామని, కోర్టులో హాజరుపరచగా జ్యుడిషియల్ కస్టడీకి తరలిస్తూ జేఎఫ్‌సీఎం ఆదేశించారన్నారు.

# మున్సిపల్ సిబ్బందితో గడ్డి చెక్కిపిస్తున్న కౌన్సిలర్



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి పట్టణములో 8వ వార్డ్ సీతానగర్ మున్సిపల్ కమిషనర్ సహకారం తో కౌన్సిలర్ పంగ రెక్క స్వామి మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఇండ్ల ముందు మోరీల మీద ఉన్న గడ్డి చెక్కిపించారు. ఈ కార్యక్రమం సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత జవాన్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.